# MUNICIPAL CORPORATION, GUNTUR.

SAFE & HEALTHY
ENVIRONMENT
INITIATIVES

## నగరపాలకసంస్థ, గుంటూరు

Meeting Conducted on 04-06-2011

నగర కమీషనర్ శ్రీ కె. సుధాకర్‌గారు నేడు నగరపాలకసంస్థ కౌన్సిల్ సమావేశ మందిరము నందు ప్లాస్టిక్ క్యారీబ్యాగ్స్ నిషేధంపై తీసుకోవలసిన చర్యల గురించి వివిధ సంస్థల వారితో అనగా ప్రభుత్వ కోల్డ్‌స్టోరేజ్ ఓనర్స్ అసోసియేషన్, ది గుంటూరు మ్యానిఫ్యాక్చరింగ్ అసోసియేషన్, అవగాహన, ఆసర, లోక్‌సత్తా, సీనియర్ సిటిజెన్, ప్రయోజన, ప్లాస్టిక్ అండ్ డిస్పోజబుల్ Manufactures & Hole sale అసోసియేషన్, ఎన్.జి.ఓస్ మరియు వివిధ వ్యాపారసంస్థల యజమానులతో సమీక్షా సమావేశమును నిర్వహించారు.

ఈ సమావేశము నందు **ఏ.పి.పి.సి.బి. ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్‌గారైన శ్రీ కె. లక్ష్మీపతి కుమార్‌గారు మాట్లాడుతూ** ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌ల వాడకం వలన అనేక అనర్థాలు జరుగుతున్నాయని, వాటి వలన జరిగే నష్టాలను వివరించి, ఇందులో భాగంగా ప్లాస్టిక్ బ్యాగ్‌లలో వ్యర్థపదార్థాలను పడవేయుట వలన పశువులు ఆ వ్యర్థపదార్థాలను క్యారీబ్యాగ్‌లతోపాటు తిని, వివిధ అనారోగ్యాలతో చనిపోతున్నాయని, ఈ ప్లాస్టిక్ పర్యావరణానికి హానికరంగా ఉండుట వలన రూల్స్ ప్రకారము 40 మైక్రాన్ల కంటే తక్కువగా ఉన్న క్యారీబ్యాగ్‌లను వాడరాదని, ఈ విధమైన క్యారీబ్యాగ్‌లను ప్రజలు తెలుసుకునే విధంగా ప్రజలలో అవగాహన కలిగించి, క్యారీబ్యాగ్‌ల వలన కలిగే నష్టాల నుండి పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు.

**లోక్‌సత్తా ప్రెసిడెంట్ అయిన శ్రీ లక్ష్మీనారాయణ రెడ్డిగారు మాట్లాడుతూ** ప్లాస్టిక్ వాడకంతో పర్యవరణం పాడైపోతుందని, ఈ విధంగా పాడవకుండా పర్యవరణాన్ని పరిరక్షించుకోడానికి ప్లాస్టిక్ బదులు గుడ్డ సంచులను వాడాలని, పూర్వం ఎక్కువగా గుడ్డ సంచులనే వినియోగించేవారని, రోజూ **రూ**. 1/- పెట్టి క్యారీబ్యాగ్ కొని పారవేసే కంటే ఒకే సారి **రూ**. 10/-లు పెట్టి గుడ్డ సంచులు కొనుక్కుంటే ఎక్కువ కాలం వినియోగించుకోడానికి ఉపయోగపడతాయని, ఇలా చేయడం వలన అందరికీ ఆరోగ్యకరమని తెలియజేశారు. మరియు సమావేశమునకు వచ్చిన సభ్యులందరికి ఉచితంగా క్లాత్ బ్యాగ్స్‌ను పంపిణీ చేసినారు.

**రేట్‌పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పరంధామయ్యగారు మాట్లాడుతూ** క్యారీబ్యాగ్‌లను గుంటూరులో చట్టంలో చెప్పిన విధంగా నిషేధించాలని, అదేవిధంగా ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలు ప్రజలు గ్రహించేవిధంగా తెలియజేయడంలో మా వంతు సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు.

**సీనియర్ సిటిజెన్ జనరల్ సెక్రటరీ శ్రీ డి. హనుమంతరావుగారు మాట్లాడుతూ** ప్రతి ఇంటి నుండి వేరు చేసిన తడి మరియు పొడి చెత్త నుండి ప్లాస్టిక్‌ను వేరుచేయాలని, ఒక వేళ ఇళ్ళ వద్ద చేయనట్లయితే, డంపింగ్ యార్డు వద్ద అయిన వేరు చేయించాలని కమీషనర్‌గారికి తెలియజేశారు. అంతేకాక ప్లాస్టిక్

వలన కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కలిగించేందుకు తమ వంతు సహకారం అందజేస్తామని తెలియజేశారు.

**ప్లాస్టిక్ అండ్ డిస్పోజబుల్ అసోసియేషన్ సభ్యులు శ్రీ రవిప్రసాద్‌గారు మాట్లాడుతూ** 40 మైక్రాన్ల కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌లను వాడకుండా చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పేపర్ గ్లాసులను వినియోగించడం వలన పేపర్ కొరకు చెట్లపైన ఆధారపడవలసి వస్తుందని, ఈ విధంగా చెట్లు కొట్టివేయడం వలన పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని, అందువలన ప్లాస్టిక్ తయారీ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని తెలియజేశారు. అంతేకాక పాశ్చాత్య దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో ప్లాస్టిక్ వాడకం చలా తక్కువగా ఉన్నదని తెలియజేశారు.

**హౌస్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీ పి.ఎస్.ఎన్. మూర్తిగారు మాట్లాడుతూ** శ్రీ రవిప్రసాద్‌గారు మాట్లాడిన దానిలో ప్లాస్టిక్ వినియోగం భారత్‌లో తక్కువైనప్పటికీ వాటికి సక్రమంగా వినియోగించకపోవడం, సరైన మోతాదులో ప్లాస్టిక్‌ను తయారు చేయకపోవడం, అలాగే పర్యావరణానికి హానికలిగించే విధంగా ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వస్తువులు పడవేయడం మొదలైన విషయాలను నియంత్రించినట్లయితే ప్లాస్టిక్ వలన పర్యావరణానికి ముప్పు తగ్గుతుందని, ప్రమాదం ఉండదని, ఈ విధమైన చర్యలు అధికారులు తీసుకున్నట్లయితే ఇతర స్వచ్ఛంధ సంస్థల ద్వారా కూడా ప్రజలకు అవగాహన కలిగించుటకు అవకాశం ఉంది కనుక మావంతు సహకారాన్ని కూడా అందిస్తామని తెలియజేశారు.

**ప్లాస్టిక్ మ్యానుఫాక్చరింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాతూరి బాలకృష్ణ గారు** మాట్లాడుతూ తాము సమాజంలో ఒక భాగమని, చట్టపరిధిలో మావంతు సహాకారము అందిస్తామని, ఒక కాలనీని ప్లాస్టిక్ రహితంగా చేయడానికి సహాకారము అందిస్తానని తెలియచేసారు. కాలనీ వివరాలు తర్వాత తెలియచేస్తానన్నారు.నూతన గవర్నమెంట్ ఉత్తర్వుల ప్రకారము ప్లాస్టిక్ వేస్ట్ మెనేజమెంటు సిస్టమ్‌లో తయారీదారుల భాగస్వామ్యానికి కొంత టైము కావాలని కోరినారు.

**శ్రీ జోగారావు గారు, ప్రెసిడెంట్** మాట్లాడుతు పూర్వం భోజననానికి అరటి ఆకులు విస్త్రాకులు వాడేవారు దానివలన పర్యావరణానికి హాని కల్గించే విధంగా ఉండేదికాదు. కాని ప్రస్తుతానికి ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్, ప్లాస్టిక్ గ్లాసులు వాడుటవలన పర్యావరణానికి హాని కల్గుతున్నదని ఇంటువంటి హాని కల్గించే విధంగా ఉండే ప్లాస్టిక్‌ని సక్రమముగా వినియోగించాలని లేదా వాటిని నిషేధించాలని కోరినారు

**శ్రీ కె.సాంబయ్య గారు, లోక్‌సత్తా సభ్యులు** మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల మనకు నష్టం కల్గించే విధంగా ఉన్న చట్టలను మార్చుకొని ప్రజలకు ఆనారోగ్యం కల్గించే భుగర్భజలాన్ని తగ్గించే ప్లాస్టిక్‌ని వాడాలని అవసరం అయితే వాటిని నిషేధించాలని తెలియపరచినారు.

**శ్రీ సదాశివరావుగారు** మాట్లాడుతూ 40 మైక్రాన్‌ల ప్లాస్టిక్ బ్యాక్ నిషేదించుటలో భాగంగా వ్యాపారస్తులందరు సహాకరించాలని తెలియచేసినారు. నగరంలోని కాలేజిలలో, స్కూల్స్ నందు సమావేశములు నిర్వహించి ప్రజలకు అవగాహన్ పెంచాలని కోరినారు. అదేవిధంగా పర్యావరణానికి హాని కల్గించే విధంగా ఉండే ప్లాస్టిక్ కి బదులు గుడ్డ సంచులు ప్రజలకు అందచేయాలని దానికి గాను వారి దగ్గర నుండి రూ. 2/-లు తీసుకొని తక్కవు సమయంలో ఎక్కువ ప్రచారం అవుతుందని తెలియచేశారు.

**శ్రీపిచ్చిరెడ్డి గారు యన్.జి.ఓ సభ్యులు** మాట్టాడుతూ ప్రజలకు హాని కల్గించే విధంగా ఉండే ప్లాస్టిక్‌ని తప్పని సరిగా నిషేధించాలని కోరినారు.

ప్రతిఒక్కరు 40 మెక్రాన్ కంటే ఎక్కువగా ఉన్న క్యారీ బ్యాగ్‌లను వాడిపడవేయకుండా మరల మరల వాడుకొవాలని తెలియచేసినారు. చట్టప్రకారము ఇంతకు ముందు 20 మెక్రాన్‌లని తర్వత 40 మెక్లాన్ల్ కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగ్‌లను వాడకుడదని ముందు ముందు 60 మెక్రాన్ 100 మెక్రాన్ల్ గా చేస్తుపోతే ప్రజలు కుడా క్యారీ బ్యాగ్‌లను విచ్చల విడిగా వాడతారని తెలిపారు. ప్రజలకు హాని కల్గించే విధంగా ఉండే ప్లాస్టిక్ బ్యాగ్స్, గ్లాసులను నిషేధించాలని కోరారు. మందంగా ఉండే క్యారీ బ్యాగ్‌లను తయారు చేసి వాటిని ప్రజలు మరల మరల వాడేలా ఉండాలని తెలిపారు.

**శ్రీ వెంకటరావు గారు యన్.జి.ఓ సభ్యులు** మాట్లాడుతూ పర్యవరణ దినం ముందురోజు ఈ మీటింగ్ లో మాట్లాడటం సంతోషించవలసిన విషయం అని తెలియపరుస్తూ భూమి మీద జీవించే హక్కు మానవులకే కాదు చుట్టు ప్రకల ఉన్న చెట్లు, జంతువులను కుడా కాపాడుకోవాలని కోరినారు. అదేవిధంగా పర్యావరణానికి హానికల్గించే విధంగా ఉండే వాటిపై తగిన చర్యలు తీసుకొవాలని తెలిపారు.

**ప్రొఫెసర్ శ్రీమతి వి. జయ గారు** మాట్లాడుతూ గ్లోబల్ వార్నింగ్ వల్ల ఏర్పడే నష్టాల గురించి తెలియపరుస్తు పర్యావరణానికి హని కల్గించే విధంగా ఉండే ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లను ప్లాస్టిక్ గ్లాసులను నిషేధించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే బాధ్యత ప్రతిఒక్కరిది అని భావించాలని కోరారు.

**శ్రీ నాగరాజు గారు** మాట్లాడుతు ప్రజలందరు ముఖ్యంగా బద్దకం, సోమరితనాన్ని వదిలి ప్రతి ఒక్కరు ఇంటినుండి ఏర్పడే చెత్తను డంపర్ బిన్‌లో మాత్రమే వేయాలని అలాకాకుండా బిన్ ప్రక్కన గాని రోడ్డు మీదకాని, మురికి కాలువయందు వేయకుడదని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ తమ ఇంట్లో ఉన్న వారికి ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను తెలియపరుస్తూ పర్యవరణాన్ని రక్షించుకోవాలని తెలిపారు.

**లోక్‌సత్తా ఆర్గనైజేషన్ సభ్యులు శ్రీ సూర్యగారు మాట్లాడుతూ** ప్లాస్టిక్ టెక్నాలజీ మెషిన్ ద్వారా ప్లాస్టిక్‌ను ఆయిల్‌గా మర్చవచ్చుని, ఈ టెక్నాలజీని భారత్‌లో కూడా వినియోగించడానికి తెలియజేశారు.

సమావేశంలో పాల్గొన్న వివిధ సంస్థలకు చెందిన సభ్యుల అభిప్రాయాల సేకరణ అనంతరం నగర కమీషనర్ శ్రీ **కె. సుధాకర్‌గారు మాట్లాడుతూ** మైక్రోమీటర్ తెప్పించి ప్లాస్టిక్ మందమును ఏ విధంగా తెలుసుకోవాలో ప్రత్యక్షంగా తెలియజేశారు. ప్రజల అవసరాలనుబట్టి మన వ్యాపార సంస్థలు నడుస్తున్నాయని, అలాగని ప్రజలకు హాని కలిగించే ప్లాస్టిక్‌ను వాడరాదని, ప్రజల కొరకు చట్టాలు వచ్చాయిగాని, ప్రజలకు విరుద్ధంగా చట్టాలు ఉండవని తెలియజేశారు. ప్రజలకు హాని కలిగించే విధంగా ఎవరైనా ప్లాస్టిక్‌ను తయారు చేసినా, అమ్మినా, వినియోగించినా వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని మరియు వ్యాపారులు, స్వచ్ఛంధ సంస్థలు ప్రజలకు హానికలిగించే ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలలో అవగాహన కలిగించడమేకాక, వాడుక వలన అనర్ధాలు కూడా వారికి తెలిసేవిధంగా అవగాహన కలిగించాలని తెలియజేశారు.

ప్లాస్టిక్ తయారు చేసే సంస్థలు అందరూ వాటి మందాన్ని, సంస్థ చిరునామాను ప్రతి క్యారీబ్యాగ్ మీద Registered No.ని తప్పనిసరిగా ముద్రించాలని తెలియజేశారు. స్వచ్ఛంధ సంస్థల సభ్యులు ప్రతి ఒక్కరూ ఒక్కొక్క కాలనీని ఎన్నుకుని, ఆ ప్రదేశాలలో ప్రజలకు ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కలిగించే బాధ్యతను తీసుకొవాలని తెలియచేసారు.

సమావేశమునుకు హజరైన సభ్యులు ఈ దిగువ తెలిపిన ప్రాంతాల ప్రజలలో ప్లాస్టిక్ వాడకంపై అవగాహన/నిషేధము కొరకు తాము కృషి చేస్తామని తెలియచేసినారు

| | వరుస సంఖ్య | ఆర్గనైజేషన్ అసోసియేషన్ | ప్రాంతాలు | ఆ ప్రాంత శానిటరీ ఇనస్పెక్టరు |
|---|---|---|---|---|
| | 1 | లోక్‌సత్తా డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ, 9394150021 | 1)లక్ష్మీపురం<br>2)పండరీపురం<br>3)అశోక్ నగర్<br>4)చంద్రమౌళి నగర్ | జె.రామారావు యస్.ఐ.-18,<br>కె.వెంకటేశ్వర్లు యస్.ఐ.-19<br>జె.రామారావు యస్.ఐ.-18,<br>కె.వెంకటేశ్వర్లు యస్.ఐ.-19 |
| | 2 | శ్రీ పరంధామయ్య రేట్ పేయర్స్ అసోసియేషన్, 9885024216 | 1)సాంబశివపేట | సిహెచ్. అమరేంద్ర, యస్.ఐ-5 |
| | 3 | శ్రీ పి.యస్.మూర్తి, అవగాహన, 9440220011 | 1)అరండల్‌పేట<br>2)బ్రాడీపేట | యస్.మల్లిఖార్జునరావుయస్.ఐ.-20<br>కె.మనోహర్‌బాబు, యస్.ఐ -23 |
| | 4 | శ్రీ జి.వెంకటరావు,<br>శ్రీ ఏడుకొండలు,<br>ప్రయోజన ఆర్గనైజేషన్,<br>9948190291,<br>9441294460 | 1)గాంధీనగర్<br>2)చాకలి గుంట<br>3)ఏటుకూరు రోడ్డు | డి.ప్రసాదరావు, యస్.ఐ.-8 |

| | | | | |
|---|---|---|---|---|
| | 5 | శ్రీ మాతూరి బాలకృష్ణ, ప్రెసిడెంట్, ప్లాస్టిక్ మ్యానుఫ్యాక్చరింగ్ అసోసియేషన్, 9848132095 | కాలనీ వివరాలు తర్వాత తెలియచేస్తామన్నారు | |
| | 6 | శ్రీ టి.యస్.ప్రకాశరావు, ద గుంటూరు డిస్ట్రిక్ట్ కోల్డ్ స్టోరేజ్ అసోసియేషన్, 9440353695 | 1000 క్లాత్ బ్యాగ్స్ ఉచితంగా ఇస్తామన్నారు. | |

ఈ సమావేశము నందు డిప్యూటీ కమీషనర్ శ్రీ కె. లక్ష్మీనారాయణ, ఇంచార్జి ఎం.హెచ్.ఓ. శ్రీపి.వి. నరసింహారావు, ఏ.పి.పి.ఎస్.సి.బి. ఈ.ఈ. శ్రీ కె. లక్ష్మీపతి కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీ రవీంద్రనాయక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పలు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, వ్యాపార సంస్థల యజమానులు తదితరులు పాల్గొన్నారు.